# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

## వరంగల్

గురువారం 22-05-2025 పేజీలు : 14


వరంగల్ మే 21 :

ఉరుములు, మెరుపులు, పిడుగులతో కురుస్తున్న అకాల వర్షాలు కర్షకులను కలవర పెడుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు వర్షపు జల్లులు జడివానగా మరికొన్ని చోట్ల కురవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడ్డారు. తడిసిన ధాన్యంతో దిగాలు పడుతున్నారు. వాతావరణంలో ఒకవైపు మార్పులు వచ్చి 40గరిష్ట డిగ్రీల కంటే తక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నా ఉక్కపోత మాత్రం వదలడం లేదు. బుధవారం సరాసరి 20.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రుద్రంగిలో 25.3, చందుర్తిలో 35.9. వేములవాడ రూరల్‌లో 9.0, బోయినపల్లిలో 12.9, వేములవాడలో 23.1, సిరిసిల్లలో 16.3, కోనరావుపేటలో 40.6, ఎల్లారెడ్డిపేటలో 15.3, వీర్నపల్లిలో 35.3, ముస్తాబాద్‌లో 4.9, గంభీరావుపేటలో 22.3, ఇల్లంతకుంటలో 12.1 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షానికి బోయినపల్లి, వీర్నపల్లి, చందుర్తి, కోనరావుపేట, సిరిసిల్ల, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, రుద్రంగి మండలాల్లోని పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడ్డారు. తడిసిన ధాన్యంతో పాటు ఉరుములు, మెరుపులతో పిడుగులు పడడంతో పొలాల వద్ద ఉన్న పశువులు చనిపోతున్నాయి. వర్షాల పరిస్థితి అంతు చిక్కకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 244 కేంద్రాలను పౌరసరఫరాల శాఖ ప్రారంభించింది. ఇందులో 74 కేంద్రాల్లో కొనుగోళ్లను పూర్తి చేసింది. ఐకేపీ ద్వారా 190 కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించి 62 కేంద్రాల్లో పూర్తి చేశారు.

# కర్షకుల్లో కలవరం..

- ఒకవైపు ఉక్కపోత.. మరోవైపు ఉరుములు, మెరుపుల వాన
- జడివానతో తడిసిన ధాన్యం
- త్వరగా కొనుగోలు చేయాలని రైతుల ఆందోళనలు





- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర
- ప్రణాళిక బద్ధంగా వరదల బారి నుండి ప్రజలను రక్షించాలి
- పునరావాస కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి
- అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి
- వరదల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర

## అధికారులు సమన్వయంతో పనిచేసి వరదలతో

# నష్టం కలగకుండా చూడాలి

మిగతా 14లో...

## ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

మిగతా 13లో...



## సనాతన హిందూ సమితి చేయూత

వరంగల్ సిటీ, మే21 (ప్రజాజ్యోతి):సనాతన హిందు సేవా సమితి వారు నగరానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచారు. మంగళవారం వరంగల్ మట్టేవాడ కు చెందిన రుద్ర తార బాయ్ మరియు అయిత భాగ్యలక్ష్మి లకు చెందిన 2 పేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేసారు. ఈ సందర్భంగా సనాతన హిందూ సమితి వారికి లబ్ది పొందిన కుటుంబాల వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, మేకల శశికాంత్, కొండపర్తి శ్రీకాంత్, మంద యాకుబ్ రాజ్, బెలిదే రాజేశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ స్వరాజ్య స్థాపకుడు నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ

**మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్.**

చెన్నారావుపేట మే 21( ప్రజా జ్యోతి):



దేశ సౌభ్రతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు గ్రామ స్వరాజ్య స్థాపకుడు నవ భారత నిర్మాత స్వర్గీయ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..భారత ప్రధాని దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని చెన్నారావు పేట కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది రాజీవ్ గాంధీనే అని గుర్తు చేసారు. గ్రామాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని,ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగ ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమేనని అన్నారు...ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాల్లపెల్లి సర్వయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ శ్రీనివాస్ రెడ్డి జయేందర్ రెడ్డి మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపిటిసి ఈర్యా నాయక్ చేవ్వ వెంకన్న వీరా రెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి నర్సు నాయక్ నర్సింహ నాయక్ రమేష్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్ మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్ కందిక సునీల్ వాలియ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరహనుమన్ విజయ శోభ యాత్ర ( బైక్ ర్యాలీ )

రఘునాథపల్లి, మే 21 ( ప్రజాజ్యోతి):

గురువారం రోజు హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని రఘునాథపల్లి మండలం అశ్వారావుపల్లి గ్రామంలోని శ్రీ గుప్తా ప్రసన్న భక్త ఆంజనేయ స్వామి దేవాలయం లో ఉదయం మహారుద్ర మన్యు హోమం కార్యక్రమం అనంతరం సాయంత్రం 4:00 గంటలకు శ్రీ వీర హనుమాన్ విజయ శోభ యాత్ర ( బైక్ ర్యాలీ )దేవస్థానం నుండి ప్రారంభమై అశ్వారావుపల్లి, వేల్ది గ్రామాల మీదుగా రఘునాథపల్లి మండల కేంద్రం లోని హనుమాన్ మందిరం వరకు శోభ యాత్ర నిర్వహించడం జరుగుతుంది కావున ఈ యాత్రలో హిందూ బంధువులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు,గ్రామా పెద్దలు, హనుమాన్ భక్తులు వేలాది తరలి వచ్చి ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయగలరని మనవి.శ్రీ గుప్త ప్రసన్న భక్త ఆంజనేయ స్వామి దేవాలయం, అశ్వారావు పల్లి

# ఉగ్రవాద సంస్థలకు పాలుపోసి పెంచిన పాకిస్తాన్

- ఉగ్రవాదాన్ని వదలక పోతే పాకిస్తాన్ పని ఖతమే
- బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు
- ఈనెల 23న నిర్వహించే తిరంగా ర్యాలీని సక్సెస్ చేయాలి

మరిపెడ,మే21,(ప్రజాజ్యోతి):

ఉగ్రవాద సంస్థలకు పాలుపోసి పెంచిన పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని వదిలేయకపోతే పాకిస్తాన్ పని ఖతమేనని బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాశ్మీరులోని పెహల్గామ్ లో ఉగ్రదాడికి పాల్పడి 27 మంది ప్రాణాలను బలిగొన్న,మతోన్మాద ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ ప్రారంభించి దాడులు చేసి,ఉగ్రకుట్ర సూత్రధారులను,వారి ఉగ్ర స్థావరాలను నాశనం చేసి ప్రతికారా చర్యకు పాల్పడితే, పాకిస్తాన్ సహకరించాల్సింది పోయి,భారతదేశంపై చైనా,టర్కీ ఆయుధాలతో దాడులకు పాల్పడితే, భారత్ స్పందించి ఆర్మీ చేపట్టిన మెరుపు దాడులతో పాకిస్తాన్ చిత్తుచిత్తుగా ఓడిపోయిందని,భారత పౌరుల ప్రాణాలు,జవానుల ప్రాణాలు త్యాగం చేసి భారతదేశానికి చేకూర్చిన విజయానికి గుర్తుగా,ప్రధాని పిలుపుతో దేశవ్యాప్తంగా చేపట్టిన తిరంగా ర్యాలీలో భాగంగా ఈనెల 23న మరిపెడలోని కార్గిల్ సెంటర్ నుండి రాజీవ్ గాంధీ సెంటర్ మీదుగా తిరిగి కార్గిల్ సెంటర్ వరకు జాతీయ జెండాలు చేత భూని ర్యాలీ తీయనున్నామని,ఈ ర్యాలీలో ప్రభుత్వ అధికారులు, ప్రజా సంఘాలు,అన్ని పార్టీల నాయకులు, సకల జనులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదం వాణిజ్యం కలిసి కొనసాగదని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య,సామాజిక సంబంధాలను రద్దుచేసి పాకిస్తాన్ కు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు గాదె ఉపారెడ్డి,మరిపెడ మండల బిజెపి అధ్యక్షులు కట్టోజు గంగాధర్,బిజెపి నాయకులు జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఝాన్సీరెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ కు లేదు

- అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడ్డ ఎర్రబెల్లి
- అవినీతిచిట్టా విప్పుతాం..జైలుకు పంపుతాం






తొర్రూరు, మే 21 ( ప్రజా జ్యోతి ):

నిస్వార్ధంగా ప్రజాసేవ కోసం పాలకుర్తికి వచ్చిన ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పానుగోటి సోమేశ్వర రావు, బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. ఝాన్సీ రెడ్డి పై టిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి వారు మాట్లాడారు. ఎర్రబెల్లి రాజకీయ ప్రస్థానం మొత్తం డాక్టర్ రాజేందర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి దంపతుల సహకారంతోనే కొనసాగిందని,ఆయన బరిలో ఉన్న ప్రతి ఎన్నికల్లో వారు ఆర్థిక సహాయం చేసిన మాట విస్మరించరానిదన్నారు.ఝాన్సీ రెడ్డి దంపతుల సహాయం పొంది వారిపైనే విషం చిమ్మడం సిగ్గుచేటన్నారు.డబ్బులు తీసుకున్నది నిజం కాదని దయాకర్ రావు నిరూపించగలడా అని ప్రశ్నించారు.సహాయం పొందినప్పుడు గుర్తుకురాని పౌరసత్వ విషయం ఇప్పుడు ఎందుకు లేవనెత్తుతున్నాడని ప్రశ్నించారు.పాలకుర్తి అభివృద్ధి ధ్యేయంగా చర్లపాలెం కోడలుగా ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి అడుగు పెట్టారని,నిస్వార్ధంగా సేవ చేస్తున్నారని తెలిపారు. పౌరసత్వాన్ని అడ్డుకున్న వారసత్వాన్ని ముందుకు తెచ్చి ఎర్రబెల్లికి ఓటమి రుచి చూపించారని తెలిపారు. నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తున్న ఝాన్సీ రెడ్డికి, అవినీతి సామ్రాట్ దయాకర్ రావుకు స్పష్టమైన తేడా ఉందన్నారు. రాజకీయాల్లోకి రాకముందు ఆయన ఆస్తులు, ఇప్పుడున్న ఆస్తులు ఎంతో ప్రజలకు తెలుసునని, గుర్తూరు గ్రామంలో 100 ఎకరాలు ఏ కష్టార్జితంతో సంపాదించావని దుయ్యబట్టారు. మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరుతో అవినీతికి తెరతీశాడని,కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో శ్రీనిధి సంస్థ నుంచి కోట్లు దండుకున్నాడని విమర్శించారు. 15 ఏళ్లుగా దయాకర్ రావు చేసిన అభివృద్ధిపై ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎర్రబెల్లి అవినీతి బాగోతం బయటపెట్టి జైలుకు పంపించే వరకు ఊరుకునేది లేదన్నారు. ఆయన నాయకత్వంలో ఎవరు ఎదగవద్దని, సామాన్య కార్యకర్తలను తొక్కిపడేశాడని ఆరోపించారు.ఎర్రబెల్లి ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకులు ఝాన్సీ రెడ్డి పై కారు కూతలు కూస్తున్నారని, ఆమె గురించి విమర్శించే అర్హత వారికి లేదన్నారు. అడ్డగోలుగా ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ రాయపర్తి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మాజీ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్, గుండాల నర్సయ్య, మెరుగు మల్లేశం గౌడ్, వెన్నెం సోమిరెడ్డి, అలువాల సోమయ్య, గూడెల్లి రామచంద్రయ్య, సహదేవ్, యనమల శ్రీనివాస్, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, దొంగరి రేవతి, వెలుగు మహేశ్వరి, ఉపేంద్ర, రాణి, అనిత, రమేష్, మేఘ్య నాయక్, గోపి నాయక్,గిరిధర్, అభిరామ్, పరశురాములు,నడిగడ్డ మధు, ప్రవీణ్ నాయక్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరుల చిత్ర పటం బహుకరించిన వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్

## - మిత్రుల కష్ట సుఖాలు పంచుకునేదే బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్




**మరిపెడ,మే21(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు వెంకట వినయ్ కుమార్,ఖమ్మం పట్టణానికి చెందిన వెంకటలక్ష్మి ప్రసన్న వివాహం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగింది.ఈ వివాహానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై నూతన వధూవరును ఆశీర్వదించి వారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కులాలకు వర్గాలకు మతాలకు అతీతంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని.ఈ ఫౌండేషన్ సభ్యుల కష్టసుఖాలను పాలుపంచుకునే వేదికగా ఉంటుందని నూతన వధూవరులు సేవ మార్గంలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అశోక్,సాయి, రాహుల్,నరసింహా,భీమ తదితరులతోపాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు



**వెంకటాపురం,మే 21 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథిగృహం ఆవరణలో భారతదేశ మాజీ ప్రధాని,దివంగత నేత భారతరత్న,స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పేద ప్రజల అభివృద్ధి జరిగినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుందని,దేశానికి దిశ నిర్దేశం చేసిన గొప్ప మార్గదర్శి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు.అప్పటి ప్రధాని తన తల్లి ఇందిరాగాంధీ మరణానంతరం రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవిని చేపట్టడం జరిగిందని,40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ,భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతి పిన్న వయస్కుడని తెలిపారు.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ,ఉదారీకరణలపై దృష్టి సారించి కంప్యూటర్లు,టెలి కమ్యూనికేషన్లు వంటి రంగాలలో అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని అన్నారు.రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారని తెలిపారు.స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారని అన్నారు.దేశంలో ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువత ఎన్నికల్లో పాల్గొనేందుకు ఓటు హక్కు కల్పించారని అన్నారు.1991 మే 21న తమిళనాడు రాష్ట్రంలోని పెరంబదూర్ ఎన్నికల ప్రచారంలో ఎల్.టి.టి.ఇ తీవ్రవాదులు జరిపిన మానవ బాంబు దాడిలో మరణించారని,రాజీవ్ గాంధీ మరణించిన మే 21ని తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించబడిందని తెలిపారు.ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను ప్రధానం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,బి-బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,బాలసాని వేణు,శ్రీరామల రమేష్,కాల్వ సుందర్రావు,మాజీ జెడ్పిటిసి పాయం రమణ,మాజీ ఎంపిటిసి గార్లపాటి రవి,మండల యూత్ అధ్యక్షులు చిట్టెం సాయి కృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాధన పల్లి శ్రీను,ఉప్పల హరి,ధనపనేని నాగరాజు,మధుకూరి ప్రసాద్,దర్రా రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు




**వర్ధన్నపేట , మే 21(ప్రజా జ్యోతి):** భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ, వర్ధంతి సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం, వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని వరంగల్ - ఖమ్మం 563 జాతీయ రహదారి పై ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పూల మలాలు వేసి నివాళులు అర్పించిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నెహ్రూ తరువాత అంత దార్శనికత ఉన్న ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ . వారు జీవించి ఉన్నట్లు అయితే భారత దేశం ప్రపంచంలోనే అగ్ర రాజ్యముగా ఏదిగేది అనడములో ఎలాంటి సందేహం లేదుయువత రాజకీయాల్లోకి రావాలి అని దేశానికి సాంకేతిక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీనీ తీసుకొని వచ్చిన మహానుబావులు రాజీవ్ గాంధీ, ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలని చెప్పి యువత రాజకీయాల్లోకి రావాలంటే ఎన్నికల్లో యువత పాల్గొనే అవకాశాన్ని కల్పించాలని చెప్పి ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకే తగ్గించి 18 సంవత్సరాలు ఉన్న యువతకు ఓటు హక్కును కలిపించిన దార్శనికుడు స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ. గాంధీజీ కన్న కలల గ్రామ స్వరాజ్యం ద్వారానే రామరాజ్యం స్థాపించాలనే ఉద్దేశంతో 73 వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు విధులు అధికారాలు కల్పించి స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేసిన ఘనత ఆ మహానేత రాజీవ్ గాంధీ ది. ఈ దేశ స్వతంత్ర పోరాటం చేసి స్వతంత్రం తీసుకొచ్చిన గాంధీ దేశం కోసం చంపబడ్డారు,ఈ దేశం కోసం జవహర్ లాల్ నెహ్రూ 13 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు,ఈ దేశం కోసం ఇందిర గాంధీ చంపబడ్డారు,ఈ దేశం కోసం రాజీవ్ గాంధీ ఎల్ టీ టి ఉగ్ర వాదుల చేతిలో చంపబడ్డారు. కొంతమంది నాయకులు ఎలాంటి పోరాటం చేయకుండా మతోన్మాదం ,కులాల కుంపట్లు,ప్రాంతీయ వాదాలతో పబ్బం గడుపుకుంటున్నారు. ఈ దేశ ప్రజలు గమనిస్తున్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీల కుటుంబమునకు చెందిన రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిని చేయాలని చూస్తున్నారు దేశ ప్రజలు.ఈ కార్యక్రమములో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, గుంటీ కుమారస్వామి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్,టెంపుల్ చైర్మన్ మైదాం బుచ్చి మల్లు,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షుడు కుల్ల యాకంతం,మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్,సీనియర్ నాయకులు తాల్లపెల్లి యాదగిరి, మరుపట్ల సాయికుమార్,మైనార్టీ మండల నాయకులు ఎండి దాదా సాహెబ్,జోగులా పారిశా,ఏలీయా,అంబేద్కర్ గ్రామ అధ్యక్షుడు ఎలియాస్,ల్యాబార్తి గ్రామ అధ్యక్షుడు సీధుముళ్ళ భాస్కర్, కత్రియాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాటీ కాయల కుమార స్వామి,మైనార్టీ నాయకులు షబ్బీర్ ,ఎండి జహంగీర్.తదితరులు పాల్గొన్నారు...

# జన్ను రాజు కు దళితరత్న అవార్డు బహూకరణ



**వర్ధన్నపేట, మే 21 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన జన్ను రాజు కి దళిత రత్న అవార్డ్ ను బహుకరించిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ ఉత్సవ కమిటీ.శాతవాహన యూనివర్సిటీ పూర్వ విద్యార్థిగా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ దళిత సమాజాన్ని విద్యావంతులుగా మార్చుతూ సేవాభావంతో అనేక కార్యక్రమాలు చేస్తున్న తనను రాష్ట్ర అంబేద్కర్ సంఘం గుర్తించి అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళిత రత్న అవార్డులు అందించడం గర్వాంగా ఉందని అవార్డ్ ను అందజేసిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇటుక రాజు రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు దళిత సంఘాల నాయకుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి పట్టివేత ఒకరి అరెస్ట్




**వరంగల్ తూర్పు మే 21ప్రజాజ్యోతి:** ఉన్నతధికారుల ఆదేశాలు మేరకు ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ ఖిలవరంగల్ అధికారులు నగరంలో విస్తృతంగా దాడులు చేసి గంజాయి రవాణా మరియు అమ్ముతున్న ఒక వ్యక్తి అరెస్టు చేసి అతని వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకొన్నారు కొత్తపల్లి గ్రామం జమ్మికుంటా మండలం కరీంనగర్ జిల్లా కు చెందిన గండికోట వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మహారాష్ట్ర రాష్ట్రంనుండి ఏండు గంజాయి తీసుకువచ్చి వరంగల్లోని అవసరమైన వారికి ఏండు గంజాయి విక్రయించి డబ్బులు అక్రమంగా సంపాదిస్తున్నాడు సమాచారం తెలుసుకున్న ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ ఖిలా వరంగల్ అధికారి మరియు సిబ్బంది అతనిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 300గ్రామ్ ల ఏండు గంజాయి మరియు ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని అతనిని రిమాండ్ కై జైలుకు పంపినట్లు ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే రాజు తెలిపినారు ఈ దాడి లో %ూ% కబీర్దాస్ ఎస్సై మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూముల రీసర్వే పై అవగాహన సదస్సు

## వెంకటాపురం తహశీల్దార్ లక్ష్మీరాజయ్య

**వెంకటాపురం,మే 21 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి డిజిటల్ భూసర్వేలో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద వెంకటాపురం మండలంలోని నూగురు రెవెన్యూ గ్రామం ఎంపిక అయిందని స్థానిక తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.దానికి సంబంధించి జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటలకు బీసీ మర్రిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు మండలంలోని ప్రతి ఒక్క రైతు తప్పక హాజరుకావాలని కోరారు.



# కోటి 40 లక్షలతో అభివృద్ధి పనుల శంకు స్థాపన

- గ్రామాలు మెరుగు పరచడమే మా ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చూసే బాధ్యత నాదే
- గత ప్రభుత్వం లో ఏం అభివృద్ధి జరగలేదు
- కాంగ్రెస్ వచ్చాక పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు - ఎమ్మెల్యే





**కోడకండ్ల రూరల్, మే 21 (ప్రజా జ్యోతి):** మండలంలోని రామన్నగూడెం, లక్ష్మక్క పల్లి గ్రామాల్లో బుధవారం స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేశారు.డప్పు సప్పుల్ల నడుమా అభిమానులు,కార్యకర్తలు, మహిళాలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని ప్రధాన కూడలి నుంచి కార్యక్రమ స్థలం వరకు సాగిన ఈ ర్యాలీలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా మంజూరైన కోటి 40 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతగా నిలుస్తుంది అని చెప్పారు. గ్రామంలో రవాణా సౌలభ్యం, శుభ్రత ,మురుగునీటి నిర్వహణ వంటి అంశాల్లో మెరుగుదల రావడానికి రామన్నగూడెం లో రూ.80 లక్షలు, లక్ష్మక్క పల్లి లో రూ.60 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేశామన్నారు. నాణ్యతతో పనులు చెయ్యాలని ప్రజల జీవన ప్రమాణాలు, మెరుగుదల, సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలు పూర్తయిన తర్వాత ప్రజలకు మంచి సౌకర్యం, రవాణా సౌలభ్యం, శుభ్రత అందుతుందన్నారు. ప్రతి పథకం ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తేనే అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి తీసుకెళ్లే బాధ్యతను నేను గౌరవంగా తీసుకుంటున్నాను అన్నారు. ప్రజల సహకారం కీలకమని అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని మీ ఆశీర్వాదం తో పాటు సహకారం నాకు మరింత బలాన్ని చేకూరుస్తుందని ప్రజలకు గుర్తు చేశారు.

**గ్రామ అభివృద్ధి పట్ల గ్రామస్తుల హర్షం:** గ్రామ అభివృద్ధి కోసం గ్రామానికి నిధులు కేటాయించడంపై ఎమ్మెల్యే పని తీరుపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తూ అభివృద్ధి కార్యక్రమాల ను కొనసాగేలా తమ వంతు సంపూర్ణ మద్దతు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, పాలకుర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు గ్రామస్తులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- మార్కెట్ ను సందర్శించిన తెలంగాణ రైతు సంఘం..
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు



**నర్సంపేట, ప్రజాజ్యోతి:** అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రలలో కాంటలు పెంచి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. ఈరోజు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించడం జరిగింది నర్సంపేట మార్కెట్లో ధాన్యం రైతులను కలుసుకొని మాట్లాడటం జరిగింది నర్సంపేట మార్కెట్లో ధాన్యం సరిపడ కాంటాలు పెట్టకపోవడం పెట్టిన ధాన్యాన్ని వెంటనే షిఫ్ట్ చేయకపోవడం వలన మందకోడీగా కాంటాలు జరుగుతున్నట్లు రైతులు రైతు సంఘం నేతలతోని వాపోయారు. **ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ...** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల వస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని వేలాది ఎకరాలలో రైతాంగము వరి పంట నూర్పిడి చేసి కల్లాలు తీసుకొచ్చి అమ్ముకోవడం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఖరీద్ దార్లు బార్దాన్ సప్లై చేయక కాంటాలు సక్రమంగా పెట్టకపోవడం వల్ల సుమారుగా రెండు వారాల నుంచి కల్లాల మీద ధాన్యాన్ని పోసుకొని రైతులు ఎదురుచూస్తున్నారు ఈ క్రమంలో వర్షాలు రావడంతో కల్లాల మీద ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునే ఏర్పాట్లు లేకపోవడం వలన వర్షానికి దాన్యం తడిసి ముద్దయిందని దీనివలన రైతాంగము ఏం చేయాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు,ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు నిండా మునిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు కావున ప్రభుత్వము మంత్రులు చెబుతున్నట్లుగా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడమే కాకుండా బోనస్ కూడా రైతాంగానికి చెల్లించాలని డిమాండ్ చేశారు అదే సందర్భంలో సమస్యను నర్సంపేట రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి చరవాణి ద్వారా తీసుకపోవడం జరిగింది రైతులు తీవ్రమైన అవస్థల్లో ఉంటే అధికారులు ఎవరూ పట్టించు పోకపోవడం చాలా దారుణమని అన్నారు ఆర్డీఓ వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చరవాణిలో రైస్ సంఘం నేతలకు హామీ ఇచ్చారు కానీ ఈరోజు వాతావరణం చూస్తే వర్షాలు తగ్గుముఖం పట్టే పరిస్థితి కనిపించట్లేదు కావున అధికారులు వెంటనే రైతుల వద్దకు వెళ్లి ఆందోళన చెందవద్దని తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని రైతాంగానికి భద్రత ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి రైసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమార్ స్వామి సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హనుమకొండ శ్రీధర్ గొర్రెల మేకల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ కుక్కల సతీష్ గడ్డమీద బాలకృష్ణ కలకోట్ల అనిల్ దాసరి నరేష్ జెట్టి రాజు జగన్నాథం కార్తీక్ జాటోద్ వీరన్న కందికొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలి

- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజనాల శ్రీహరి



**వరంగల్ సిటీ, మే 21 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ, ఆర్థిక భద్రత కల్పించి ఆదుకోవాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కోరారు. మంగళవారం నగరంలోని వరంగల్ చౌరస్తాలో విలేకరుల సమావేశంలో రాజనాల శ్రీహరి మాట్లాడుతూ సుమారు నాలుగు లక్షల మంది సీనియర్, జూనియర్ తాత్కాలిక ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు రాక ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తరుచుగా అవుట్ సోర్సింగ్ సంస్థలు మారడం, తద్వారా కొత్తగా వచ్చిన వారు అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ, ఉద్యోగులను నియమించుకుంటున్నారు. తీరా ఉద్యోగంలో చేరాక సరైన సమయంలో జీతాలు రాక ఉద్యోగులు నానా అవస్థల పాలవుతున్నారు. ఇట్టి విషయాన్ని గమనించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కోసం ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పిడుగు పడి గొర్ల కాపరి మృతి



**కొత్తగూడ మే 21 ప్రజా జ్యోతి:** కొత్తగూడ మండలం ఓటాయి గ్రామానికి చెందిన ఏశబోయిన చేరాలు గొర్ల కాపరి పిడుగు పడి మృతి చెందిన సంఘటన ఓటాయి గ్రామం లో జరిగింది. ఏశబోయిన చేరాలు రోజు వారి విదంగా బుధవారం రోజు కూడ గొర్రెలను మెపడానికి అడవికి వెళ్ళాడు మధ్యాహ్నం సమయంలో ఆకస్మాత్తుగా ఉరుములు మెరుపులు గాలితో కూడిన వర్షం పడింది వర్షం లొ గొర్రెలను ఇంటికి తోలుకొని వస్తుండగా ఆకస్మాత్తుగా పిడుగు పడి మృతి చెందాడు. ఈ సంఘటన తో వారి కుటుంబం లొ ఓటాయి గ్రామం లొ విషాదఛాయలు అలుముకున్నవి.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 21 (ప్రజాజ్యోతి) :** రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కాలువల వద్ద జాగ్రత్తగా ఉండాలని, వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద ఉండరాదన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు అందరూ అప్రమత్తం గా ఉండాలని ఏమైన ఇబ్బందులు ఎదురయ్యాయని తమ దృష్టి కి వస్తే వెంటనే స్పందించాలన్నారు ధాన్యం కుప్పలు తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 21 (ప్రజాజ్యోతి) :**

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా? లేదా? వైద్యులు ఎలా చూస్తున్నారు? వైద్య చికిత్సలు మంచిగా అందుతున్నాయా? ఔషధాలన్నీ ఆస్పత్రిలోనే ఇస్తున్నారా? అని ఆరా తీశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తోన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీటీ స్కాన్ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, లాప్రోస్కోపీ సేవలు, డెంటల్ సేవల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఆసుపత్రిలో పలు విభాగాల్లోని ఏసీలను పునరుద్ధరించాలని, పూర్తిగా పనికిరాకుండా ఉంటే కొత్తవి అమర్చాలని ఆదేశించారు. యూడీఐడీ కేటాయింపు కోసం దివ్యాంగులను ఎక్కువ సేపు వరకు వేచి ఉండేలా చేయకుండా, వెంటవెంటనే వారిని పరీక్షించాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ని తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఎంసీహెచ్ లో కూడా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ హెచ్ఓడీలు, వైద్యులతో సమావేశమయ్యారు. ఆస్పత్రిలో సమస్యల గురించి వైద్యులతో చర్చించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య చికిత్సలతో పాటు మౌలిక వసతులను కూడా మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తోన్న వైద్య కళాశాలను సందర్శించి, పర్యవేక్షించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, విద్యార్థుల వసతి గృహం నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం కోసం వేసే పైప్ లైన్స్, ప్రహరీ గోడ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తదితరాల వంటి వాటిపై ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, డీఆర్డీఏ వసంత, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ

# పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బియేఎస్ఎస్ అమలు

**-పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు - జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ పి ఎస్**

**మహబూబాబాద్ ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి):**

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 14 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ పి ఎస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది



చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నిరుపేదలకు అండగా పెద్ది వెంకటనారాయణ గౌడ్

**భీమదేవరపల్లి మే 21 ప్రజా జ్యోతి:**



మండల%శీ%లో ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల కిరణ్ అనారోగ్యంతో మృతి ఇటీవల చెందారు. మృతుని కి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.కుటుంబ ఆర్థిక పరిస్థితి విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గుప్తా, కొలుగురి రాజు, అధరి రవి , గనవెయిన కొమురయ్య , పోగుల శ్రీకాంత్ ,కిషన్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**మండల అధ్యక్షులు జినుకల రమేష్**



**నర్సింహులపేట మే 21 (ప్రజా జ్యోతి):**

బుధవారం మండల కేంద్రం చౌరస్తా లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని పేర్కొన్నారు.దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని,దేశాన్ని టెక్నాలజీ రంగం వైపు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. భారతదేశానికి ప్రధాన మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి గురించి వివరించారు..రాజీవ్ గాంధీ భారత దేశానికి ఎనలేని సేవలు చేసిన గొప్ప నాయకులని, బ్యాంకులను జాతీయం చేయించిన ఘనత రాజీవ్గాంధీకే దక్కిందని అలాగే దేశంలో ఐటి రంగాన్ని ప్రవేశపెట్టింది రాజీవ్గాంధీ నని అలాగే ఈ దేశంలో పేద ప్రజలు ఉండొద్దనే ఉద్దేశంతో పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్గాంధీ దేనని వారు అన్నారు. రాజీవ్గాంధీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు పొట్టన పెట్టుకోవడం జరిగిందని అలాగే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్గాంధీఆశయాలు కొనసాగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలువల శ్రీనివాస్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ మండల యూత్ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ గుండా గాని వెంకన్న గౌడ్ పొన్నం శ్రీకాంత్ దసరా నాయక్ మండల నాయకులు రమేష్ దోమల యాదగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న నరేష్ గౌడ్ ఉప్పలయ్య యాదవ్, మల్లయ్య మధుకర్ రెడ్డి అవిలయ్య రమేష్ వీరన్న శ్రీనివాస్ రాజేష్ వెంకన్న బిక్షం యూత్ కాంగ్రెస్ నాయకులు కాస యాకయ్య ప్రవీణ్ యకన్న ఉపేందర్ గౌడ్ నాగబెల్లి ముఖేష్ లింగన్న శ్రీను నరేష్ ప్రశాంత్ రామ్ రెడ్డి సురేష్ వీరన్న నాగేష్ రవి కిరణ్ రాజేష్ వీరన్న నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

**బాధిత మిత్రుల కుటుంబాలకు అండగా ఉంటాం.**



**రాయపర్తి, మే 21 ,ప్రజా జ్యోతి:**

మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందిన బాల్య మిత్రుడు భీరెల్లి మహేందర్2001బి2002 జడ్పీహెచ్ఎస్ ఎస్ఎస్సి బ్యాచ్ రాయపర్తి మిత్రబృందం(క్లాస్ మేట్స్) బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కలిగించి 23 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.అదేవిధంగా రాయపర్తి మండల కేంద్రంలో ఎనగందుల వనజ గతంలో మరణించగా వారి కుటుంబానికి 22,000/రూపాయల ఆర్థిక సహాయం అందించారు. స్నేహితులందరం మీ కుటుంబాలకు అండగా ఉంటామని,పిల్లల చదువులకు ముమ్ముందు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2001 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం సభ్యులు కుంట రమేష్, మల్యాల మధు, ఎండి రజాక్ , పెండ్లి రాజు, సంతోష్, ప్రవీణ్ శ్రీకాంత్, సారయ్య అశోక్, ఎండి ఇక్బాల్, జక్కుల రాజు శ్రీకాంత్ , సాబీర్ చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రనగర్ పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభ

**సంఘంలో 122 మంది సభ్యులు.. 18సం"నుండి 24లక్షల పొదుపు సంఘం ఆదాయం..**

**పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దాసారపు రాజమౌళి.. ఉపాధ్యక్షులు మిట్టపల్లి పవన్..**





**ఎల్కతుర్తి మే 21 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ గ్రామంలో పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభను సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు సభనంతరంఇంద్రనగర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా, దాసారపు రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి పవన్ పాలకవర్గ సభ్యులుగా తాడూరి కుమారస్వామి, కడారి మురళి, అంబాల రాజు, కడారి ఎల్లయ్య, అంబాల రమేష్, మిట్టపల్లి దినేష్, కడారి అనిల్, కడారి సుధాకర్, సాతూరి సురేష్, ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు, దేవాకరి కిష్టయ్య, సంఘ ఎన్నికల అధికారి కంచర్ల కిష్టయ్య సమితి గణకులు పోలు పూర్ణచందర్ సంఘ గణకుడు కోరే రవి గౌరె అశోక్ రత్నాకర్ రెడ్డి అల్లి కిరణ్ రాజు సంఘసభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యాన్ని అభినందిస్తూ టేకుమట్లలో తిరంగా ర్యాలీ




**టేకుమట్ల మే 21 ప్రజాజ్యోతి న్యూస్:** ఆపరేషన్ సింధూర్ విజయంతో భారత సైన్యానికి మద్దతుగా బిజెపి పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వివిధ వర్గాల సహకారంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ గత నెల 22న పహల్గాంలో పాకిస్తానీ తీవ్రవాదులు అమాయక ప్రజలను హత్య చేసిన దుశ్చర్యకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తానీ తీవ్రవాద శిబిరాలను మరియు మిలిటరీ స్థావరాలను ధ్వంసం చేసి పాకిస్థాన్ తీవ్రవాదులకు గుణపాఠం చెప్పి దేశానికి విజయాన్ని అందించి ప్రతీ భారతీయుడు గర్వపడేలా చేసిన త్రివిధ దళాల పరాక్రమాన్ని ప్రతి భారతీయుడు కొనియాడక తప్పదు. కుటుంబాలని వదిలి దేశ రక్షణ కోసం అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో పనిచేస్తూ దేశానికి విజయాన్ని కట్టబెడుతున్న భారత సేనను అభినందిస్తూ వారికి సంఘీభావంగా మనమందరం నిలబడి దేశమంతా వారికి మద్దతుగా ఉందనే భావన కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిందే ఈ తిరంగా ర్యాలీ అని అన్నారు.ఈ ర్యాలీలో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేశెట్టి గోపాల్,బండారి సమ్మయ్య,జిల్లా కౌన్సిలర్ నెంబర్ నాంసాని రమేష్,బట్టల మొగిలి,కూర సురేందర్ రెడ్డి,సంధ్య, ప్రభాకర్,దానవేణి కుమార్,అజయ్,దేశెట్టి మహేందర్,శ్రీపతి శివ,రవి,బట్టల రాజు, మంద వెంకటేష్, అబెంగుల రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 నుండి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభం స్థానిక సిజెఐటి లో శిక్ష ణ

**ఒరిజినల్ సర్టిఫికెట్ లు తప్పనిసరి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా నుండి మొత్తం 225 మంది దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. మొత్తం 50 పని దినాల శిక్షణలో భాగంగా ఈ నెల 26 వ తేదీ నుండి ఉదయం 8 గంటలకు స్థానిక సిజెఐటి కాలేజ్ లో శిక్షణ ప్రారంభం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే అభ్యర్థులు ఈ శిక్షణ కి ఒరిజినల్ డాక్యూమెంట్ లతో హాజరు కావాలని, లేని యెడల వారు కట్టిన ఫీజు వ్యర్థం అవుతుందన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రాజేష్



**భీమదేవరపల్లి, మే 21 ప్రజా జ్యోతి....** హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా వ్యాప్తంగా సోమవారం అర్ధరాత్రి పలువురు తహసిల్దార్లకు స్థానచలనం కల్పించారు. ఈ నేపథ్యంలో భీమదేవరపల్లి తహసిల్దార్ గా బి రాజేష్ బదిలీ కాగా, భీమదేవరపల్లి లో పనిచేస్తున్న రోకుల ప్రవీణ్ కుమార్ ను కలెక్టరేట్ కు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాయబ్ తహసిల్దార్ సూర్య కు ఇంచార్జ్ ఇచ్చి రిలీవ్ అయ్యారు. దాదాపు 16 నెలల పాటు తహసిల్దార్ గా ప్రవీణ్ కుమార్ ఇక్కడ విధులు నిర్వర్తించారు. ఆయన స్థానంలో ఇటీవల వరంగల్ జిల్లా నుంచి వచ్చిన బి. రాజేష్ భీమదేవరపల్లి తహసిల్దార్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా విధులు నిర్వహిస్తానని అన్నారు.

# అకాల వర్షం రైతన్న కష్టం

**తడిసి ముద్దయిన ధాన్యం రాశులు.....**

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విన్నపం....**





**నర్సంపేట, మే 21, ( ఉదయ అక్షరం ):** అకాల వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యం రాశులు . ఏమి తోచక ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో రైతులు ప్రభుత్వమే ఆదుకోవాలని రైతుల ఎదురుచూపులు.

గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు నర్సంపేట డివిజన్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన వరి ధాన్యం రాశులు నింపిన బస్తాలు , ఇలాగే వర్షం కురిస్తే ధాన్యం రాశులలో మొలకలు వచ్చే అవకాశం ఉన్నందున తడిసిన ధాన్యం ను త్వరగా ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి బస్తాలను త్వరగా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. ఖానాపురం మండలంలోని పలు గ్రామాలలో, రంగాపురం,అశోక్ నగర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సముద్రంలాగా కనిపిస్తున్న కొనుగోలు కేంద్రాలు, అధికారులు సందర్శించి కొనుగోలు కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేసి రైతులను ఆదుకోవాలని త్వరగా కొనుగోలు ను వేగవంతం చేయాలని కోరారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి




**టేకుమట్ల మే 21 ప్రజాజ్యోతి న్యూస్:** భారత ప్రధాని రాజీవ్ గాంధీ 60 వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఏర్పాటు చేయగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్ హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రధానిగా ఉండి అనేక కార్యక్రమాలు చేయడమే కాకుండా దేశానికి మొదటగా టెలికాం రంగంతో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,కంప్యూటరికరణను ఈ దేశానికి పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీ. అలాగే 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కల్పించారు. అలాగే చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లతో పాటు గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను సమకూర్చి జవహర్ రోజ్ గార్ పథకం ద్వారా అభివృద్ధి చేశారు. రాజీవ్ గాంధీ ని భారతదేశ సమాచార విప్లవ పితామహుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి, మండల నాయకులు కోరె చందు,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల యశ్వంత్,గొల్లపెల్లి వెంకటేశ్వర్లు,బోనగిరి తిరుపతి,చిలుక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుర్రపు నాగరాజు గౌడ్



**టేకుమట్ల మే 21 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని కుందనపల్లి వాస్తవ్యులు దేశెట్టి శైలజ వెడ్స్ ఉదయ్ కిరణ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్.వారి వెంట దేశెట్టి గోపాల్,మహేందర్, సునీల్,లక్ష్మయ్య, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జంటలకు ఆశీర్వాదం



**కోడకండ్ల రూరల్, మే 21(ప్రజా జ్యోతి):**
కొడకండ్ల మండలం నిలిబండ తండా,కొడకండ్ల గ్రామాలలో నిర్వహించిన వివాహ రిసెప్షన్ కార్యక్రమాలకి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన వధూవరులు సురేష్, శ్రీదేవి, మరియు రాములు, ప్రియాంక, దంపతులను ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్న ఎల్కతుర్తి ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్




**ఎల్కతుర్తి మే 21 ( ప్రజా జ్యోతి):**
మంగళవారం రోజున ఉదయం ఎల్కతుర్తి మండలం పెంచికల్పేట్ చెక్ పోస్ట్ వద్ద పశువులను తరలిస్తున్న టాటా ఏసీ వెహికల్ నంబర్ %ూ 02 ఖజ% 17 83 నంబర్ గల వెహికల్ ను అనుమానం స్పదంగా వెహికల్ ను అడ్డగించి తనిఖీ చేయగా డ్రైవర్ గొల్ల శ్రీకాంత్ వయసు 30 సంవత్సరాలు సన్నాఫ్ రాజయ్య యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆరెపల్లి గ్రామానికి చెందిన హుస్నాబాద్ మండలం జిల్లా సిద్దిపేట్ వాసిని వెహికల్ లో పశువులను తరలిస్తుండగా సుందరగిరి విలేజ్ చిగురుమామిడి మండల్ కరీంనగర్ జిల్లా డిస్టిక్ టు వరంగల్ కు పశు వులను వధించేందుకు తరలిస్తున్నారు ఎలాంటి ఆధారాలు లేకుండా రైతు లేకుండా తరలిస్తుండగా రక్షించిన 2 ఆవులు 1 దూడను సురక్షితంగా పశువులను పట్టుకొని వీరిపై కేసు నమోదు చేసి చింతగట్టులోని మహర్షి గోశాలకు పశువులను ఎస్సై ప్రవీణ్ కుమార్ తరలించారు. ఈ తనిఖీ లో ట్రైనీ ఎస్సై సుజిత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వెటర్నరీ డాక్టర్ దీపికా రెడ్డి పాల్గొన్నారు.

# బాల స్వస్తి కార్యక్రమం ద్వార మాల్ న్యూట్రిషన్ బాధితులను గుర్తించాలి

**-అంగన్‌వాడీ పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించలి**

**-వివిధ రకాల ఎనీమియా గుర్తించాలి -డి ఎం హెచ్ ఓ రవి రాథోడ్**

**మహబూబాబాద్ ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి):**
రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమం కింద అంగన్వాడీ సెంటర్లలోని పిల్లలందరికీ కంటి పరీక్షలను నిర్వహించాలి. బుధవారం రాష్ట్రీయ పాల స్వస్తి కార్యక్రమం కింద పని చేస్తున్న సిబ్బందితో జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల్ న్యూట్రిషన్ తో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి సరియైన చికిత్స మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనీమియా ముక్తు భారత్ కార్యక్రమంలో ఎంతమంది పిల్లలు సివియర్ ఎనీమియా, మోడరేట్ ఎనీమియా, మైల్డ్ ఎనీమియా, గుర్తించి వారికి ఐరన్ మరియు ఫోలిక్ ఆసిడ్ మాత్రలను ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమము కింద ఆర్ బి ఎస్ కే టీములు ట్రైబల్ వెల్ఫేరు, పాఠశాలలు కస్తూర్బా పాఠశాలలు, మిగతా పాఠశాలలో సందర్శనలో గుర్తించిన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లైన్ లిస్టు, సంబంధిత పాఠశాల



హెడ్మాస్టర్ దగ్గర, వైద్య ఆరోగ్యశాఖ అధికారి దగ్గర మరియు ఆర్బీఎస్కె టీమ్ల వద్ద ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, డాక్టర్ కుమార్ డాక్టర్ శివరాం తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష విరమణకు బయలుదేరిన హనుమాన్ దీక్ష పరులు

**చెన్నారావుపేట,21(ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో హనుమాన్ దీక్షపరులు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హనుమాన్ మాల విరమణ చేయడానికి హనుమాన్ దీక్ష పీఠానికి బయలుదేరడం జరిగింది. సనాతన ధర్మాన్ని పాటిస్తూ హిందూ ధర్మ వ్యాప్తి కోసం సకల జన సహితం కోసం హనుమాన్ మాల దీక్షలను గ్రామంలోని ఆంజనేయస్వామి భక్తులు మండల దీక్ష, అర్ధ మండల దీక్ష ఏకాదశ మండల దీక్ష స్వీకరించారు. ఎంతో నియమ నిష్ఠలతో హనుమాన్ దీక్ష కాలాన్ని భక్తి ప్రపత్తులతో స్వీకరించి నేడు హనుమాన్ జయంతి సందర్భంగా మాల విరమణ చేయడానికి గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి ఎత్తి దీక్ష విరమణకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వీరచారి స్వామి, వంశీ కృష్ణస్వామి, శ్రవణ్ స్వామి సతీష్ స్వామి, రాజుస్వామి, నాగరాజు స్వామి, సందీప్ స్వామి, రాజు స్వామి,సింహాద్రి స్వామిశివ స్వామి, కన్నె




స్వాములు ప్రజ్వల్ స్వామి, వెంకీ స్వామి, కుమార్ స్వామి,మహేందర్ స్వామి, గురుస్వాములు కన్నస్వాములు,హనుమాన్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏంపేడు గ్రామం లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**శ్రీరామ నామం లతో మారుమోగిన గ్రామ వీధులు.ఆంజనేయ స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం.**

**ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్న కోటగిరి సతీష్ గౌడ్**



**టేకుమట్ల మే 21 ప్రజాజ్యోతి న్యూస్:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఏంపేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మాలధారణ వేసిన హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర,నగరన సంకీర్తన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తాంజనేయస్వామి ఫోటోని ప్రత్యేక వాహనమంలో ఉంచి, వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక అలంకరణలు చేశారు.వాహనానికి హనుమాన్ జెండలు కట్టి,హనుమాన్ భక్తులు గ్రామస్తులు జెండాలను చేతబట్టి ఎంపెడు గ్రామంలోని వాడవాడలో శ్రీరామ జయరామ అంటు రామనామ, హనుమనామ సంకీర్తనలతో తిరిగారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో వచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. రామనామ హనుమనామాలతో ఎంపేడు గ్రామం మారుమోగింది. అనంతరం హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముప్పిడి రాజిరెడ్డి.యాద వైకుంఠం.కూర రవీందర్ రెడ్డి.యువకులు శ్రీపతి నల్లగొండ మణికంఠ.రాగుల కిషోర్.సట్ల సుమన్.స్వాములు. దేశెట్టి సాయి.సట్ల శ్రీకాంత్.రెడ్డి రాజుల రాజు.పాల శ్రీను.కోటగిరి సుమన్.శ్రీపతి పవన్.నెరెల్ల వెంకటేష్.శ్రీపతి అజయ్.శ్రీపతిఅనిల్.శ్రీపతి సన్నీ. ఇసంపల్లి లిట్టు.మాలాధారణ వేసిన స్వాములు అందరూ గ్రామ పెద్దలు.గ్రామ ప్రజలు. యువకులు.అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎంఓ మల్లికార్జున్ ఘనంగా సన్మానం



**బయ్యారం,,మే 21. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం సబ్ పోస్ట్ ఆఫీస్ నుండి నార్త్ సబ్ విజన్ కు ఎమ్ఓ తపాలా శాఖలు చేస్తున్నటువంటి మల్లికార్జున రావు బదిలీపై వెళ్తున్నటువంటి సందర్భంగా బయ్యారం తపాల శాఖ సిబ్బంది కి ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వారు పోస్టల్ డిపార్ట్మెంట్ కు ఎనలేనటువంటి సేవలు అందించారు.అదేవిధంగా ఎప్పటికీ ఇతర సబ్ డివిజన్ లో కూడా అదే విధంగా ఉండాలని సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదే విధంగా నూతనంగా సారయ్య జాయిన్ జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బయ్యారం తపాలా శాఖ సిబ్బంది నందిగామ సత్యనారాయణ,గట్టు కమలాకర్ లక్ష్మారెడ్డి, హరి ప్రసాద్, గంగుల భాస్కర్, సూర్య నాయుడు, ఆశిక్ అంజలి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించిన

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్



**గణపురం ప్రజాజ్యోతి మే 21:**
గణపురం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘన నివాళి అర్పించిన మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారత దేశాన్ని ఐటీ, టెలికాం, అంతరిక్ష పరిశోధన రంగాలలో ప్రపంచంలో నేడు భారత దేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు పునాదులు వేసిన భారతరత్న, దివంగత మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు మామిళ్ల మల్లికార్జున్ గౌడ్ దుడపాక దుర్గయ్య కృష్ణ ఎల్లస్వామి మండ ప్రశాంత్ వెంకటేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన మైనార్టీ నాయకులు



**డోర్నకల్ మే 21 (ప్రజా జ్యోతి)...**
మండల కేంద్రానికి నూతనంగా బదిలీపై తహశీల్దార్ ఇమ్మానియేల్ గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ ని మర్యాదపూర్వకంగా పట్టణ అధ్యక్షుడు ఖాదర్ బాబా, మైనార్టీ నాయకులు జాన్మియా శాలువాతో సత్కరించి డోర్నకల్ మండల అభివృద్ధికి తోడ్పడుతూ... ప్రజల సమస్యలు మీ దృష్టికి అందించిన ప్రతి ఒక్కరు వారికి సేవలు అందించాలని వారు తెలిపారు.

## సచివాలయంలో సాంస్కృతిక సారథి వెన్నెలను కలిసిన బందెల



**హసన్ పర్తి, మే-21(ప్రజాజ్యోతి):**
తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెలను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య బుదవారం హైదరాబాద్ లోని తెలంగాణ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య తాను కాంగ్రెస్ పార్టీలో గత 30సంవత్సరాల నుండి క్రీయాశీల రాజకీయాల్లో పనిచేస్తున్నానని తనకు నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొరకు మొదటి నుండి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన వారికి,ఎన్నికల సమయంలో పదవులను త్యాగం చేసిన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పక తగిన పదవి ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల మణిదీప్,కొండల్ రెడ్డి, దేవేందర్, కిరణ్ సాయి, శివ,బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దర్గా గంధం ఉత్సవాలు

**- వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**-భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన అధికారులు**

**-భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రారంభమైన గంధం జాతర ఉత్సవాలు**



**దామెర, మే 21 (ప్రజాజ్యోతి)::**
హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ లోని సైలాని బాబా దర్గా గంధం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 118 వ ఉర్సు గంధం ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం రాత్రి మహారాష్ట్ర నుంచి వచ్చిన బ్యాండ్ వాయిద్య కళాకారుల చప్పుల మధ్య సైలని బాబా పీఠాధిపతి మహమ్మద్ అబ్దుల్ హమీద్షామియా ప్రత్యేక ప్రార్థనలతో గంధం జాతరను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఒంటే మీద గంధం తీసుకువచ్చి సైలని బాబా దర్గా ఆవరణలో సమర్పించి భక్తుల కోలాహలం మధ్య ఉత్సవాలను ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. తెలంగాణలోని పలు జిల్లాల నుండి మరియు మహారాష్ట్ర, చతిస్గడ్ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద మొత్తంలో తరలివచ్చారు. ఈ మేరకు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు దర్గాను సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు. గంధం తీసుకు వచ్చే సమయంలో భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా పోలీసులు ప్రత్యేక బలగాలతో మోహరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జాతరను భక్తుల కోలాహలం మధ్య ఘనంగా ప్రారంభించారు. జాతరకు వచ్చిన భక్తులకు జాతర కమిటీ సభ్యులు ఉచిత భోజన వసతి కల్పించారు.



## దళిత రత్న అవార్డు అందుకున్న కుక్క ముడి సంపత్



**గణపురం ప్రజాజ్యోతి మే 21:**
గణపురం మండలం బస్వ రాజు పల్లి గ్రామానికి చెందిన కుక్క ముడి పోచమ్మ పోశయ్య కుమారుడు కుక్క ముడి సంపత్ వైద్య రీత్యా కొత్తగూడెం లో నివసిస్తున్నారు ఈయన గత 35 సంవత్సరాలుగా వైద్య రంగంలో విశిష్ట సేవలు పేదలకు ఉచితంగా సేవలు అందిస్తున్న భద్రాది కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలానికి కుక్కమూడి సంపత్ ను రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ 134వ జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటుక రాజు రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా స్థానికులు కు సుపరిచితులుగా ఉంటూ పలు రకాల సేవ కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొంటున్నారు లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం వహిస్తూ పేదలకు తన వంతు సహాయం అందిస్తున్నారు డయాబెటిస్ రోగులకు ఉచితంగా రోగనిర్ధారణ పరీక్షలు ఔషధాలు ఏర్పాటు చేస్తున్నారు సంపత్ కు ఈ అవార్డు దక్కడం పట్ల బస్వ రాజు పల్లి కుటుంబ సభ్యులు స్నేహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం ఉన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభకు దక్కిన పురస్కారం గా అభివర్ణించారు భవిష్యత్తులో ఆయనకు మరిన్ని అవార్డులు దక్కాలని కోరుకున్నారు.

# అధికార పార్టీ అండతోనే ఐకెపి మహిళలపై దాడి

- మాజీ ఎంపీటీసీ సాగర్ పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి
- ఐకెపి మహిళలపై జరిగిన దాడిని అన్ని వర్గాలు ఖండించాలి
- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి



**గణపురం ప్రజాజ్యోతి మే 21:** అధికార పార్టీ అండతోనే మహిళలపై దాడి చేశారని మాజీ ఎంపీటీసీ సాగర్ పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ఐకెపి మహిళలపై జరిగిన దాడిని అన్ని వర్గాలు ఖండించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి విజ్ఞప్తి చేశారు.బుధవారం గణపురం మండల కేంద్రంలో ఉన్న బుర్రకాయల గూడెం ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద జరిగిన గొడవల్లో మాజీ ఎంపీటీసీ సాగర్ తన అనుచరులు ముగ్గురు మహిళలపై దాడి చేసిన విషయం తెలుసుకున్న ధర్మ సమాజ పార్టీ నాయకులు దాడిలో తీవ్రంగా గాయపడ్డ ఆకుల రేణుక ను కలిసి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి,మండల అధ్యక్షులు కుర్రి స్వామినాదన్ లు మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతోని చట్టం అంటే భయం లేకుండా తనపై గతంలో కేసులు ఉఃదనే విషయం తెలిసి కూడా మహిళలపై విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.అధికార పార్టీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయించి కొట్టించడమేనా మహిళ అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు. అధికారులు అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవడం వల్లే సమస్య ఇంత తీవ్రమైందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# స్మశానవాటికకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు



**హసన్ పర్తి, మే-21(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధిలోని బైరన్‌పల్లి గ్రామ స్మశాన వాటికలో ప్రజలకు నీళ్ల లేక స్నానాలు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారని గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగానే వారు వెంటనే సమస్యపై స్పందించి బోర్, మోటార్, స్నానం ఘట్టాల కొరకు ఎంపీ శ్రీమతి కడియం కావ్య నిధుల నుండి నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించగా నేడు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు జట్టి యుగేందర్, హసన్ పర్తి మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రుద్రారపు అనిల్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సంగనబోయిన రామకృష్ణ, హసన్ పర్తి మండల ఉపాధ్యక్షుడు మంద రాజు, బైరాన్ పల్లి గ్రామ కార్యదర్శి వెంకన్న మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిర్మాణాత్మక పోరాటాలు కొనసాగించాలి

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**మరిపెడ,మే21(ప్రజాజ్యోతి):** క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు క్రియాశీలక ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.మరిపెడ టౌన్ 5 మహాసభ అక్కినపల్లి రాములు అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి పార్టీ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడంలో,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెంది,దేశ సంపద కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతూ ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నా పట్టించుకోకుండా,రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తూ, రాజ్యాంగ సంస్థలను తమ ఇష్టా రీతిగా వాడుకుంటూ ప్రతిపక్షాలపై నిర్వీర్యం చేయాలని కుట్రలు పన్నుతూ,ప్రజలలో భావోద్రేకాలను రెచ్చగొడుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను, ప్రతిశీల శక్తుల ఐక్యమై ఎదురుకోవాలని పిలుపునిచ్చారు.మరిపెడ టౌన్ కార్యదర్శిగా మల్లెపాక యాకన్న, సహాయ కార్యదర్శిగా పగిల్ల అంజయ్య నీ ఏడుగురితో కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,నెల్లుట్ల నారాయణ,పాక వెంకన్న,ఎం వెంకన్న, తిప్పర్తి సైదులు,పానుబోతు వెంకన్న, పానుబోతు రమేష్,పాక నరేష్,రాసల్ల యుగంధర్,లింగయ్య,మధు,రేగ నరసయ్య,గంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్ల పట్టివేత

**దామెర, మే 21 (ప్రజాజ్యోతి)::** దామెర మండలం పసరగొండ నుంచి హనుమకొండ కు అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్ లను ఓగ్లాపూర్ లోని సైలానీ బాబా దర్గా వద్ద దామెర పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ



**బయ్యారం, , మే 21. ప్రజా జ్యోతి:** కాశ్మీర్‌లోని పెహల్గావ్‌లో భారతీయులపై ముష్కరులు జరిపిన దాడికి ప్రతీకారంగా త్రివిధ దళాలు పాకిస్థాన్‌పై చేసిన దాడులకు మద్దతుగా ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ రాజకీయ, ప్రజా, కుల, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. వర్తక, వ్యాపార రంగాల వారు షాపులను బంద్ చేసి మరీ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంపైకి ఎవరు దాడి చేసేందుకు ప్రయత్నించినా భారతీయులందరూ ఒక్కటై ముక్తకంఠంతో సైనికులకు మద్దతిస్తామని పేర్కొన్నారు.పాక్ ద్వంద్వ నీతిని అవలంభిస్తోందని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా భారతీయులందరూ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు, భారీ పతాకాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలు చేస్తూ, పాటలు పాడుతూ సైనికుల సేవలను కొనియాడారు.ఈ ర్యాలీలో మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్ రావు, ఊకె రామ్మూర్తి, క్రాంతి కుమార్,కురియాల చంద్రయ్య,చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ దిగ్విజయయాత్ర

**భారత సాయుధ దళాల గౌరవ సూచకంగా తిరంగ యాత్ర**



**నర్సంపేట, ప్రజాజ్యోతి:** నర్సంపేట నియోజకవర్గం, భారతీయ జనతా పార్టీ సాయంత్రం 5:00 గంటలకు గత నెల ఏప్రిల్ 22 వ తారీఖు రోజు పహల్గం ఉగ్రదాడిలో భారత పర్యాటకులను హతమార్చిన పాకిస్తాన్ ఉగ్రవాదానికి మట్టికరిపించడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతదేశ త్రివిధ దళాలు కలిసి చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయానికి, త్రివిధ దళాలు భారత దేశానికి అందించిన సేవలకు కృతజ్ఞతగా, మన భారత సైన్యానికి సంఘీభావంగా మన ఐక్యత చాటడానికి నర్సంపేట పౌరుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 21/05/2025 బుధవారం రోజున నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం నుండి అంబేద్కర్ వరకు చేపట్టబోతున్న తిరంగా యాత్రలో మీడియా మిత్రులు %c% పత్రికా మిత్రులు అందరూ పాల్గొని మన సంఘీభావాన్నితెలియచేయగలరు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

- మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్



**మరిపెడ,మే21(ప్రజాజ్యోతి):** దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మరిపెడ పట్టణంలోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు.అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు.దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అప్సర్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్,మరిపెడ పట్టణ యువ నాయకుడు బంక ప్రమోద్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీతేజావత్ అఖిల్ నాయక్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో జిల్లా కలెక్టర్ దంపతులు పుష్కర స్నానం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు బుధవారం రోజున గోదావరిలో పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తూ పుష్కర స్నానాలు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుంటున్నారని తెలిపారు. పుష్కరాలు భక్తి, శ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తున్నాయని, భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయడం వల్ల ఆధ్యాత్మికంగా శుభఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, పుష్కరాలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తులు రానున్న రోజుల్లో వాహనాల్లో అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనంగా పార్కింగ్ స్థలాలను కూడా గుర్తించనున్నట్లు తెలిపారు.

## మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.**



**రాయపర్తి, మే 21 ,ప్రజా జ్యోతి:** స్వర్గీయ మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను రాయపర్తి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు. పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారంరాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..భారత దేశ ఐటీ రంగానికి ఆధ్యులు, భారతరత్న,దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ???? వ వర్ధంతి సందర్భంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అందరూ స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్భాంధవుడు రాజీవ్ గాంధీ అని మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని,తెలిపారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి



**రఘునాథపల్లి, మే 21 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండల కేంద్రంలో భారతరత్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు , జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల ఓటు హక్కు కల్పించిన ఘనత ,భారతదేశ చిత్రపటాని ఐటి రంగంలో ప్రపంచ చిత్రపటంలో ఉంచిన ఘనత ,గ్రామాల అభివృద్ధికి ఎంతో ద్రోహం చేసిన రాజీవ్ గాంధీ ఆశయాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిందిగా కోరదమైనది . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్,గాదె మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, గుగులోతు కొమురెల్లి ,గొరిగి రవి ,మినుముల వెంకట్ రెడ్డి, మొహమ్మద్ ఇబ్రహీం , కొయ్యాడ ప్రభాకర్ ,మార్కెట్ డైరెక్టర్లు లు తోటకూరి రమేష్ ,ఎండి బాష్మియా ,సిద్దేశ్ ,లోనే శ్రవణ్, బీరు మధు ,గ్రామ అధ్యక్షుడు కదారి రవి, ఐల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజు భక్తులతో కిటకిటలాడిన కాళేశ్వర క్షేత్రం

**పెద్ద సంఖ్యలో పుష్కర స్నానాలు ఆచరించిన భక్తులు**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (ప్రజా జ్యోతి):** ఏడవ రోజు పుష్కర స్నానాలు ఆచరించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం నుండే వేలాదిగా భక్తులు చేరుకున్నారు. కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోయింది. ప్రధాన ఘాట్‌లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్రమయంగా మారాయి. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్ లో పారిశుద్ధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలించారు. ఏర్పాట్లు పై అధికారులకు అక్కడికక్కడే వాకి టాకి ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు.

### కేంద్ర కమిటీ చీఫ్ నంబాల కేశవరావుతో సహా 25కి పైగా

# మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండించండి !

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి. సూర్యం**

**కొత్తగూడ మే 21 ప్రజాజ్యోతి:** గత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుంది. ఇవాళ ఉదయం నుండి ఛత్తీస్ ఘర్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25కి పైగా మృతి చెందారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరింది. ఆపరేషన్ కగార్ ని ఆపివేయాలనీ, మేధావులు, ప్రజాస్వామిక వాదులు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు, అయినా కూడా నరేంద్రమోడీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పైగా నరమేధాన్ని తీవ్రతరం చేసింది. రోజూ ఈ దేశ పౌరులను హత్యలు చేస్తూ పోతుంది. అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి, బలగాలను వెనక్కి రప్పించాలి. ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలి. ఈ రోజు బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు మరియు మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ వారికీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుంది. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని వారు కోరారు.




# ఎఫ్ ఎస్ సి ఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**పాలకుర్తి మే 21/ ప్రజా జ్యోతి /** మండలంలోని చెన్నూరు గ్రామంలో ఎఫ్ఎస్ సిఎస్ ద్వార ధాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం తనిఖీ నిర్వహించారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విధానం, మద్దతు ధర అమలు పరిస్థితులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగవంతమైన ధాన్యం కొనుగోలు జరుగాలని అధికారులను ఆదేశించారు. తూకంలో పారదర్శకత ఉండాలని, తడిపడిన ధాన్యాన్ని తిరస్కరించ కూడదని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయంకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి



**తొర్రూరు, మే 21 ( ప్రజా జ్యోతి ):** దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని, ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన దూరదృష్టం అమలు చేసిన పథకాలు ఈరోజు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉషా మహిళా మండల అధ్యక్షురాలు బూరుగుల ప్రశాంతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల వెంకట చారి,నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య జీనుగా సురేందర్ రెడ్డి, మేకల కుమార్, గుండాల నర్సయ్య,నర్కూటి గజానంద్, మెరుగు మల్లేశం గౌడ్, ముద్దం మహబూబ్ రెడ్డి,దొంగరి రేవతి,శీలం హరిత,వెలుగు మహేశ్వరి, తాటికాయల రాణి, అనిత, బోలగాని స్వర్ణ,గిరిధర్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ...భారత ప్రగతికి మార్గదర్శి"

**కొడకండ్ల రూరల్, మే 21(ప్రజా జ్యోతి):** దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ ప్రగతికి మార్గ నిర్దేశకులని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆయన 34వర్ధంతిని పురస్కరించుకొని కొడకండ్ల మండలం లక్ష్మక్క పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఆమె పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని 21వ శతాబ్దానికి తీసుకెళ్లిన దార్శనికుడన్నారు సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడనీ పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిది," అన్నారు.యువతకు అధికారం అందించాలని 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కును కల్పించారన్నారు మహిళలకు యువతకు స్వయం సమృద్ధిని కల్పించాలన్న లక్ష్యంతో నెహ్రూ యువజన కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని ఆమె అభిప్రాయపడ్డారు.శాంతి, అహింస, ప్రజాస్వామ్య విలువలపై ఆయన ప్రపంచంలో అమెరికా సహా ఆసియా ఖండంలోని పలు దేశాలతో స్నేహాన్ని పెంపొందించుకొని భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు కలిగే విధంగా చేసిన ఒక వ్యక్తి రాజీవ్ గాంధీ మాత్రమేనని ఈ సందర్భంగా ఆమె అన్నారు.విద్యా, ఆరోగ్యం, సాంకేతిక రంగాల్లో రాజీవ్ గాంధీ చేపట్టిన ప్రగతిశీల



సంస్కరణలు భారత భవిష్యత్తుకు బలమైన బేస్‌గా నిలిచాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం స్థానిక నాయకులతో కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్,పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, కొడకండ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకేశ్ తో పాటు వివిధ గ్రామాల అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సింహ గర్జన రాలిని విజయవంతం చేయాలి

**మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రవి ముదిరాజ్,**

**శాయంపేట మే 21 ప్రజా జ్యోతి:** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో ఈనెల 25న జరగబోయే ముదిరాజ్ సింహ గర్జన చైతన్య ర్యాలీని విజయవంతం చేయడానికి చేయి చేయి కలుపుతూ కలిసికట్టుగా సమిష్టి కృషితో సభను విజయవంతం చేయాలని ప్రతి గడప నుండి సభకు వచ్చి ముదిరాజ్ ల బలం బలగాన్ని చూపించాలని మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రవి ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన హక్కులను సాధించడానికి రాజకీయ పార్టీలకు




ఓట్లప్పుడే మనం గుర్తుకు వస్తున్నాం,ఆ తర్వాత మనం వారికి గుర్తుకు రావట్లేదని అన్నారు.ముదిరాజ్ లకు అధిక ప్రాధాన్యం ఇవ్వట్లేదని ముదిరాజ్ లను బిసి ఏ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ లంతా ఏకధాటిపై వచ్చి విద్య ఉద్యోగం సాధికారత లక్ష్యంగా మనకోసం ముందుకు పోతున్న మన మెపాకు అండగా ఉంటూ,మెపా సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి



**కొత్తగూడ మే 21 ప్రజాజ్యోతిః** కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమం కొత్తగూడ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ గారు ఈ దేశ సార్వభౌమ్యన్ని ప్రపంచానికి చాటి చెప్పారని రాజీవ్ గాంధీ హయంలోనే అధునాతనమైన ఐటీ ఇండస్ట్రీలో దేశంలో సరికొత్త సంస్కరణలో తీసుకొచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను,మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్,మండల నాయకులు సతీష్, సోలం వెంకన్న, కుమార్, గుమ్మడి సమ్మయ్య వజ్జ బాలరాజ్, సిద్దబోయిన లక్ష్మీనారాయణ మల్లెల లక్ష్మణ్, తేజవత్ దేశ్య నాయక్, భిక్షపతి. మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ముఖ్య నాయకులు అందరు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు భావితరానికి ఆదర్శం

**కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి మే 21/ ప్రజా జ్యోతి/** మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం



వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు భావితరానికి ఆదర్శమని,దేశానికి నూతన దిశను చూపిన మహా నీయు డన్నారు. సాంకేతికత, ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసి గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో దూరదృష్టితో అమలు చేసిన పథకాలు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు.ప్రజాస్వామ్యాన్ని గౌరవించి గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, కాంగ్రెస్ పార్టీ కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల కార్యదర్శి బైరు భార్గవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, పస్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు వివిధ గ్రామాల ఇన్చార్జులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీతంపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**హసన్ పర్తి, మే-21(ప్రజాజ్యోతి):**హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ నేదునూరి చేరాలు, ఎంపీటీసీ గిన్నారపు సుగుణ సదానందం, మాజీ సర్పంచ్ స్వప్న తిరుపతి గౌడ్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు భాష బోయిన రాజయ్య, జిల్లా నాయకులు జంపాల యుగంధర్, గిన్నారపు రాజు, దుర్గయ్య, గిన్నారపు బాబు తదితర నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి, మాజీ ప్రధానిరాజీవ్ గాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు.



## బైరాన్ పల్లి లో హమాలి (సిఐటియు) యూనియన్ ఎన్నికలు



**హసన్ పర్తి, మే-21(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామంలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు గ్రామ కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలను పాలకులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. హమాలీలు పనిచేసే ఎగుమతి,దిగుమతుల సందర్భంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా వీరి సంక్షేమానికి నయా పైసా ఖర్చు చేయడం లేదని అన్నారు. ఇందిరమ్మ పథకం కింద వీరికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. 50 సం. వయస్సు పైబడిన వారికి తొమ్మిది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని అశోక్ పిలుపునిచ్చారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా జక్కుల స్వామి ఉపాధ్యక్షులు గా కాగితాల నరసింహా స్వామి, జక్కుల ఓదెలు లను ఎన్నుకోవడం జరిగింది.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన పోలేపల్లి నాగలక్ష్మి



**హసన్ పర్తి, మే-21(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ లో గత నెల ఏప్రిల్ 30 నుండి మే 3 వరకు నెల్లూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ లో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొనడం జరిగింది. ఈ జట్టులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ లోని దేవన్నపేట కు చెందిన పోలేపల్లి నాగలక్ష్మి పాల్గొని మంచి ప్రతిభ కనబరచినందుకు మరియు వారి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గ్రామ పెద్దలు క్రీడాకారిణి నాగలక్ష్మిని మరియు కోచ్ ని అభినందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడలలో పాల్గొని మంచి విజయాలను సాధించాలన్నారు. వీరిలో పంజాల భూపాల్ గౌడ్, అయ్యాల సాంబరెడ్డి, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి పాడి ఆవు మృతి

**భీమదేవరపల్లి మే 21 ప్రజా జ్యోతి...** పిడుగు పడి పాడి ఆవు మృతి



చెందిన సంఘటన మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వంగర పశువైద్యాధికారిని కథన%శీ% ప్రకారం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బుడిమే శ్రీనివాస్ కొమురయ్య కు చెందిన పాడి ఆవు పిడుగు పడి మృతి చెందినట్టు వైద్యాధికారులు తెలిపారు. ఆవు పిడుగు పడి మృతిచెందడంతో బాధితులు రోదిస్తున్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ఆవు మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మహిళలు, బాలల సంరక్షణ కు సమన్వయం తో పని చేయాలి

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి




**ఆత్మకూరు, మే 21 (ప్రజాజ్యోతి)::** మహిళలు, బాలల సంరక్షణ కు సమన్వయం తో పని చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి తెలిపారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యం లో ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణం లో బుధవారం ఉదయం వివిధ శాఖల సమన్వయ సమావేశానికి ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ స్వాతి మాట్లాడుతూ.. గ్రామ స్థాయి లో సమస్య ను గుర్తించి, వాటి పరిష్కారానికి పనిచేయాలని కోరారు. బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, గృహ హింస, వరకట్న సమస్యలు, వివక్ష,ప్రేమ పేరుతో మోసాలు మొదలైన సమస్యలు ఎక్కువ అయిపోతున్నాయి అని, వాటి నివారణ కు అందరం కలసి పనిచేసి నప్పుడే మహిళల, బాలల సంక్షేమం సాధ్యమని అన్నారు. హనుమకొండ బాలల పరిరక్షణ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ.. బాలల హక్కులు కాపాడడం మన అందరి భాధ్యత అని.. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ప్రభుత్వం ఆదుకొని అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. బాలబాలికల పరిరక్షణ కు పనిచేసే వ్యవస్థ లను, పథకాలను వివరించారు.సఖి సెంటర్ అడ్మిన్ హైమావతి గారు మాట్లాడుతూ సమస్యలలో ఉన్న మహిళకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్ ఉంటుందని, అవసరమైన సేవలను అందిస్తుందని అన్నారు.సర్వోదయ సంస్థ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ మహిళ లకు, బాలికలకు హింసా రహిత సమాజాన్ని ఏర్పాటుకోసం మండలస్థాయి లో, గ్రామ స్థాయి లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాదని అన్నారు. గ్రామాలలో మహిళా సమస్యల పరిష్కారానికి, నివారణ కు కమిటీలను ఏర్పాటుచేసి వాటిని బలోపేతం చేయడం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు సమన్వయం తో మహిళల, బాలికల సంరక్షణ కు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఆత్మకూరు పీహెచ్సి హెల్త్ సూపర్ వైయిజర్ సంపత్, సఖీ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, భారతి, సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్వాడీ టీచర్ లు, ఐకేపీ సభ్యులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో పశువులకు పోషక ఆహారాన్ని అందించాలి

### అజోల్లా సాగును పరిశీలించిన కలెక్టర్



**ఆత్మకూరు, మే 21 (ప్రజాజ్యోతి)::** తక్కువ ఖర్చుతో పశువులకు పోషక విలువలు అందించే ప్రత్యామ్నాయ దాణాగా అజోల్లా సాగును చేపట్టి పాల ఉత్పత్తి పెంచేందుకు గాను కృత్రిమ తొట్టి ఫామ్లో అజోల్లా మొక్కలు పెంచడం ద్వారా పాల ఉత్పాదక శక్తిని పెంపొందించి అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో రత్నాకర్ రెడ్డి అనే రైతు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో చేపట్టిన అజోల్లా ఫామ్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికంగా పోషకాలు, మాంసకృత్తులు కలిగిన అజోల్లా మొక్కలు పెంచడం ద్వారా రైతులు ఇతర పోషక ఆహారాన్ని పశు వులకు అందించాల్సిన అవసరం లేకుండా అజోల్లానీ పశువుల దాణాతో కలిపి అందించడం ద్వారా పాల ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం వృద్ధి కనిపిస్తుందని, అజోల్లా మొక్కలలో మాంసకృత్తులు అధికంగా ఉండడం చేత పశువుల శరీరానికి అవసరమయిన అమినో ఆమ్లాలు విటమిన్ ఏ, విటమిన్ బి, కాల్షియం, పొటాషియం తగుపాళ్లల్లో ఉండడం చేత తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సమకూర్చుకోవడం జరుగుతుందని, అదేవిధంగా పశువుల ఆరోగ్యం పెంచి పశువుల జీవిత కాలాన్ని పొడిగిస్తుందని కలెక్టర్ తెలిపారు. అజోల్లా మొక్కలు 10 నుండి 15 కిలోల భూసారంగల మట్టిని జల్లెడ పట్టి రెండు కిలోల పేడ 30 గ్రాముల సూపర్ పాస్పేట్ గుజ్జుగా తయారుచేసి గోతులలో వేసి మొక్కలు పెంచడం ద్వారా 10 నుండి 15 రోజులు తర్వాత 500 గ్రాముల చొప్పున అజోల్లా మొక్కలు ఉత్పత్తి చేసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. తగినంత సూర్యకాంతి లభించే చెట్ల నీడలో అజోల్లా మొక్కలు ఉత్పత్తిని చేపట్టాలని ఆమె తెలిపారు. పశు వులకు అధిక పోషకాలు ఇచ్చే అజోల్లా మొక్కల పెంపకాన్ని రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు అనంతరం రైతు పశువులకు ఏర్పాటుచేసిన షెడ్యూలు పరిశీలించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఇంచార్జి అదనపు కలెక్టర్ మేన శ్రీను, ఏపిఓ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలి

## యూనిఫామ్ తయారీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఆత్మకూరు, మే 21 (ప్రజాజ్యోతి)::**
మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమైక్య ద్వారా పాఠశాలలకు యూనిఫాం అందించే యూనిఫామ్ తయారీ చేయు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సమైఖ్య సంఘాల మహిళలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం శక్తి ద్వారా రోజుకు ఎనిమిది గంటలు పని దినములలో 24 పాఠశాలలకు చెందిన యూనిఫాంలు తయారుచేయడాన్ని ఆమె అభినందించారు. పాఠశాలలు తెరిచేనాటికి యూనిఫామ్‌లు తయారు చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలను గ్రూపుల వారిగా ఏర్పడి సమైక్యంగా ఏ పని చేపట్టినప్పటికీ విజయం సాధించడం తధ్యమని ఆమె అన్నారు. యూనిఫామ్ తయారు చేయడంలో మరింత వేగం పెంచి సకాలంలో దుస్తులు అందించే విధంగా మహిళలు కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం స్వర్ణ భారతి మండల సమైక్య కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశం కల్పించేలా సంబంధిత కంపెనీలతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కంపెనీలో అవకాశం రాని మహిళలు నిరుత్సాహ పడవద్దు మండల సమైక్య సంఘాల ద్వారా



మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. డిఆర్డిఓ మేనశ్రీను మాట్లాడుతూ.. మెగా టెక్స్ టైల్ పార్కులో శిక్షణ పూర్తి అనంతరం ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకుగాను శిక్షణ కాలములో పూర్తి నైపుణ్యం పొందే విధంగా మహిళలు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఉద్యోగ అవకాశాలు రానివారు నిరుత్సాహపడకుండా వారిని నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర మూర్తి, ఎంపిఓ విమల, ఏపిఎం లలిత, మహిళా సమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**ఆత్మకూరు, మే 21 (ప్రజాజ్యోతి)::**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను సందర్శించి అవుట్ పేషంట్ రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఏపీవో రాజిరెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు భావితరానికి ఆదర్శం

**భీమదేవరపల్లి మే 21 ప్రజా జ్యోతి:**
.మండల కేంద్రంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు భావితరానికి ఆదర్శమని,దేశానికి నూతన దిశను చూపిన మహ నీయు డన్నారు. సాంకేతికత, ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసి గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో దూరదృష్టితో అమలు చేసిన పథకాలు దేశానికి మార్గదర్శకంగా



నిలుస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, కాంగ్రెస్ పార్టీ కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, కెతిరి లక్ష్మారెడ్డి, పిడిశెట్టి కనకయ్య, మాజీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ , చంద్రశేఖర్ గుప్తా,గజ్జల రమేష్, సురేష్, నారగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కుమార్ , కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా పార్టీ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, అన్నపూర్ణ, మంజుల తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**శాయంపేట మే 21 ప్రజా జ్యోతి:**
ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రజ్వాల్ సీనియర్ కార్యకర్త ఎస్కే గౌస్ పిలుపునిచ్చారు. బుధవారం శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మెడికవర్ శరత్ ఐ విజన్ సంయుక్తంగా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ



రైతులు శారీరకంగా మానసికంగా అనేక పని ఒత్తిడి వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోగ్యాన్ని పరిరక్షించడం కొరకై ప్రజ్వల్ రైతు ఉత్పద్దాల సంఘం ఇలాంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాలలో ఏర్పాటుచేసి రైతులు ఆరోగ్య పరిరక్షణ కొరకై పాటుపడుతుందని అన్నారు. కావున ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెడికవర్ శరత్ ఐ విజన్ సహకారంతో గ్రామంలో 135 మందికి పరీక్షించగా ఇందులో 35 మందికి కంటి పరీక్షలు ఉచితంగా చేయునట్లు తెలిపారు.అదేవిధంగా ఈసీజీ టుడికో 45 మంది పరీక్షించుకోవడం జరిగిందని అన్నారు .ఇంతటి సహాయ సహకారాలు అందించిన మెడికవర్ హాస్పిటల్ శరత్ ఐ విజన్ హాస్పిటల్ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో నవయుగ పాలకవర్గ సభ్యులు కర్ర ఆదిరెడ్డి గ్రామ కార్యదర్శి కిరణ్ మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ ఎండి సర్జన్ ,డాక్టర్ షఫీ, జనరల్ సర్జన్ డాక్టర్ జిన్నత్ రెడ్డి ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుమంత్ ,పియు మేనేజర్ గుడిమల మానస చౌదరి, గ్రామ క్షేత్ర కార్యకర్తలు రవిచంద్ర, పోతు సునీల్ ,వంశీ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో కదిలిన బ్యాంక్ అధికారులు

## దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు పై పరిశీలన




**దామెర, మే 21 (ప్రజాజ్యోతి):**
కలెక్టర్ ఆదేశాలతో బ్యాంక్ అధికారులు దామెర మండలం కేంద్రంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు పై పరిశీలనకు వచ్చారు. దామెర మండల కేంద్రంలో బ్యాంక్ శాఖ లేకపోవడంపై బీజేపీ నాయకులు పలుమార్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని డా. పెసరు విజయచందర్ రెడ్డి, గురిజాల శ్రీరాం రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్ కలిసి అందజేశారు. ఈ అంశాన్ని కలెక్టర్ ప్రాధాన్యతతో పరిగణించి, 20-05-2025 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని బ్యాంకుల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్, దామెర మండల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు బుధవారం బ్యాంక్ సిబ్బంది దామెర మండలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొత్తం మండలానికి సంబంధించిన నివేదిక సిద్ధం చేశారు. గ్రామాల విస్తీర్ణం, జనాభా, ప్రస్తుత బ్యాంకింగ్ పరిస్థితులు, ప్రజల నుండి స్వీకరించిన అభిప్రాయాలు మరియు బ్యాంకింగ్ సేవల లేమితో మండలం ఎదుర్కొంటున్న కష్టాలు తదితర అంశాలను సమగ్రంగా సేకరించారు. దామెర మండలంలో సుమారు 14 గ్రామాలు ఉన్నాయి. మొత్తం జనాభా సుమారు 30 వేల మంది. ఇక్కడ బ్యాంకింగ్ సేవల లేమితో ముఖ్యంగా కిసాన్, వ్యాపారులు, ఆఫీసర్స్ మరియు వృద్ధులు బాధపడుతున్నారు. ఈ నివేదిక ఆధారంగా, సంబంధిత బ్యాంకు త్వరలో దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు కోసం అనుమతులు మరియు కార్యాచరణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇది దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు దిశగా చేపడుతున్న చర్యల్లో ఒక ముఖ్యమైన దశగా అభివర్ణించవచ్చు. ఈ కార్యక్రమంలో గురిజాల శ్రీరామ్ రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్, బ్యాంక్ అధికారులు సీనియర్ మేనేజర్ వెంకటాచారి, జనరల్ బ్యాంకింగ్ మేనేజర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,



**శాయంపేట మే 21 ప్రజా జ్యోతి :** దేశంలో సాంకేతిక విప్లవానికి ఆజ్యం పోసి, కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. అతిచిన్న వయసులోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించి, దేశ భవిష్యత్తుకు నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయన్నారు. యువతలో శక్తివంతమైన మార్పును కోరుకున్నారని గుర్తు చేశారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శానం కుమారస్వామి, మారపెల్లి కట్టయ్య, రమేష్, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, రంగుబాబు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**ఎల్కతుర్తి మే 21 ( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ మాల ధారణ స్వాములంతా స్వామివారి చిత్రపటంతో డీజె చంపుల్లతో వాడ వాడ తిరగగా భక్తులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు మాట్లాడుతూ. గత సంవత్సరం కూడా ఇలాగే హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించామని స్వామివారి ఆశీస్సులు ఎప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామంలో శోభయాత్ర నిర్వహించామని తెలిపారు.

# కలెక్టర్ ఆదేశాలతో కదిలిన బ్యాంక్ అధికారులు

## దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు పై పరిశీలన

**దామెర, మే 21 (ప్రజాజ్యోతి)::** కలెక్టర్ ఆదేశాలతో బ్యాంక్ అధికారులు దామెర మండలం కేంద్రంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు పై పరిశీలనకు వచ్చారు. దామెర మండల కేంద్రంలో బ్యాంక్ శాఖ లేకపోవడంపై బీజేపీ నాయకులు పలుమార్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని డా. పెసరు విజయచందర్ రెడ్డి, గురిజాల శ్రీరాం రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్ కలిసి అందజేశారు. ఈ అంశాన్ని కలెక్టర్ ప్రాధాన్యతతో పరిగణించి, 20-05-2025 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని బ్యాంకుల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్, దామెర మండల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు బుధవారం బ్యాంక్ సిబ్బంది దామెర మండలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొత్తం మండలానికి సంబంధించిన నివేదిక సిద్ధం చేశారు. గ్రామాల విస్తీర్ణం, జనాభా, ప్రస్తుత బ్యాంకింగ్ పరిస్థితులు, ప్రజల నుండి స్వీకరించిన అభిప్రాయాలు మరియు బ్యాంకింగ్ సేవల లేమితో మండలం ఎదుర్కొంటున్న కష్టాలు తదితర అంశాలను సమగ్రంగా సేకరించారు. దామెర మండలంలో సుమారు 14 గ్రామాలు ఉన్నాయి. మొత్తం జనాభా సుమారు 30 వేల మంది. ఇక్కడ బ్యాంకింగ్ సేవల లేమితో ముఖ్యంగా కిసాన్, వ్యాపారులు, ఆఫీసర్స్ మరియు వృద్ధులు బాధపడుతున్నారు. ఈ నివేదిక ఆధారంగా, సంబంధిత బ్యాంకు త్వరలో దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు కోసం అనుమతులు మరియు కార్యాచరణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇది దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు దిశగా చేపడుతున్న చర్యల్లో ఒక ముఖ్యమైన దశగా అభివర్ణించవచ్చు. ఈ కార్యక్రమంలో గురిజాల శ్రీరామ్ రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్, బ్యాంక్ అధికారులు సీనియర్ మేనేజర్ వెంకటాచారి, జనరల్ బ్యాంకింగ్ మేనేజర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి వరదలతో

# నష్టం కలగకుండా చూడాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర
- ప్రణాళిక బద్ధంగా వరదల బారి నుండి ప్రజలను రక్షించాలి
- పునరావాస కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి
- అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి
- వరదల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాలు, వరదలపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు అందుబాటులో ఉండాలని గ్రామస్థాయిలో మొబైల్ టీం ను ఏర్పాటు చేయాలని, గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు, మహిళా సమాక్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయపరుస్తూ ప్రణాళికబద్దంగా గ్రామాలలో వరద ఉధృతికి కారణం అయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడిల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని అన్నారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, ఆత్యవసవర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయితీ సెక్రటరీలు గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలన్నారు. వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలన్నారు. గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను స్థానికంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతిరోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని చెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియ పరచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్లూఎస్ శాఖలు సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా ఫ్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రమాద కర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాక ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్నిమందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను ,మత్య కారులను ప్రతి గ్రామాలలో అందుబాటులో ఉంచాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని, వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు, గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిధిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు ,ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాల లో, రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేకఅధికారులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులు, మండల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.